


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 197 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం గురువారం 28 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 197 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 28 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

## స్థానిక ఎన్నికలపై జగన్ ఫోకస్

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఏకగ్రీవ ఎన్నిక జరిగితే నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా పరిగణిస్తానని హెచ్చరిక
- ప్రభుత్వ వైఫల్యాలపై 'వెన్నుపోటు రెండేళ్లు' బుక్‌లెట్‌ను ఇంటింటా పంచాలని ఆదేశం
- ఎస్సీలు బలంగా ఉన్నచోట వారినే అభ్యర్థులుగా నిలపాలని సూచన
- ప్రతిచోటా పోటీ చేసి వైసీపీ జెండా ఎగరేయాలని నేతలకు దిశానిర్దేశం

- మిగతా 2లో



## ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు

## మహానాడులో నారా లోకేశ్

- హైబ్రిడ్ మోడల్ లో మహానాడు అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంట అంటూ ఎద్దేవా
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్ అని కితాబు
- రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్ చేశారని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:మహానాడు ప్రారంభం సందర్భంగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రత్యర్థి పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు జరుగుతున్నప్పటికీ టీమ్ -11 కి బ్యాటింగ్ తప్పదని వార్నింగ్ ఇచ్చారు. "ఆఫ్‌లైన్ అయినా, ఆన్‌లైన్ అయినా, హైబ్రిడ్ అయినా మహానాడు మాస్ జాతర సూపర్ హిట్. పసుపు పండుగ మహానాడు. ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి నేను తెలుగు వాడిని, నాది తెలుగుదేశం పార్టీ అని చెప్పుకునే వేదిక మహానాడు. నేషన్ ఫస్ట్ అనేది తెలుగుదేశం పార్టీ విధానం. మన దేశం - మన బాధ్యత. ప్రధాని మోదీ సూచించిన మార్గాన్ని మనం ఫాలో అవుతున్నాం. నెల్లూరులో భారీగా మహానాడు నిర్వహించాలనుకున్నాం.

- మిగతా 2లో




## ఎబోలా ముప్పు: భారత్‌లో లేదు..

## కానీ నిఘా తీవ్రం!

- బెంగళూరు అనుమానిత వ్యక్తికి నెగెటివ్
- విమానాశ్రయాల వద్ద ముమ్మరంగా స్క్రీనింగ్
- ఆఫ్రికాలో వేగంగా పెరుగుతున్న బుండిబుగ్యో కేసులు
- కాంగోలో వందలాది అనుమానిత మరణాలు
- నిఘా పెంచినట్లు తెలిపిన కేంద్ర ఆరోగ్యశాఖ

పెన్ పవర్ డెస్క్:ఆఫ్రికా దేశాల్లో వేగంగా విస్తరి స్తున్న ఎబోలా వైరస్ మహమ్మా రిపై కేంద్ర ప్రభుత్వం అప్రమ త్తమైంది. దేశంలో అధికారికంగా

- మిగతా 2లో



## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు

- ఇటీవలి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నామన్న చంద్రబాబు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని వెల్లడి
- ఏఐ, ఏరోస్పేస్ వంటి రంగాలతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తామని హామీ
- మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ఉద్యోగ భరోసా కల్పించామన్న సీఎం
- వచ్చే ఎన్నికల కోసం కాదు, భావితరాల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టీకరణ


- మిగతా 2లో




## డేటా సెంటర్ల హబ్‌గా భారత్.. ఆసియా-పసిఫిక్‌లో రెండో స్థానం.. హైదరాబాద్ అరుదైన ఘనత

- ఆసియా-పసిఫిక్‌లో రెండో అతిపెద్ద డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్
- ప్రస్తుతం 1.6 గిగావాట్ల సామర్థ్యం.. నిర్మాణంలో మరో 3.1 గిగావాట్లు
- ముంబైతో పాటు హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ వంటి నగరాలు వృద్ధిలో కీలకం
- ఆసియా-పసిఫిక్‌లో హైదరాబాద్‌ను టాప్ సెకండరీ మార్కెట్‌గా గుర్తించిన నివేదిక

- మిగతా 2లో





## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

- నిత్యం తగినంత నీరు తాగాలన్న ప్రధాని నరేంద్రమోదీ
- వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచన
- వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని సూచన

పెన్ పవర్ డెస్క్:దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్ర తలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు.

- మిగతా 2లో

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు

- ఈసీ పరిధి కేవలం ఎన్నికల వరకే
- తొలగించిన పేర్లను కేంద్రానికి పంపాలని ఆదేశం
- హోం శాఖ ఆధ్వర్యంలో పౌరసత్వ విచారణ
- పౌరులని తేలితే ఓటు హక్కు పునరుద్ధరణ



పెన్ పవర్ డెస్క్:ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థించిన సుప్రీంకోర్టు పౌరసత్వంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రక్రియపై దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం ఓటరు జాబితా నుంచి వ్యక్తి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్లు కాదని స్పష్టం చేసింది. ఎన్నికలకే పరిమితంచీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో

- మిగతా 2లో

## ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ.. పలు విజ్ఞప్తులు



- నెదర్లాండ్స్ నుంచి రాగి ఫలకాలను తీసుకువచ్చినందుకు మోదీకి విజయ్ థ్యాంక్స్
- కర్ణాటకకు మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకూడదని విజ్ఞప్తి
- ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలన్న సీఎం

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

- మొదటి పేజి తరువాయి

నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు.అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు.తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు.

రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## డేటా సెంటర్ల హబ్‌గా భారత్.. ఆసియా-పసిఫిక్‌లో రెండో స్థానం.. హైదరాబాద్ అరుదైన ఘనత

భారత డేటా సెంటర్ల మార్కెట్ అత్యంత వేగంగా విస్తరిస్తూ గ్లోబల్ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో కీలక స్థానానికి చేరుకుంటోంది. ఆసియా-పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలోనే రెండో అతిపెద్ద డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్ నిలిచింది. ప్రస్తుతం దేశంలో 1.6 గిగావాట్ల కార్యాచరణ సామర్థ్యం ఉండగా.. మరో 3.1 గిగావాట్ల సామర్థ్యం నిర్మాణం, ప్రణాళిక దశల్లో ఉంది. ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నేడు విడుదల చేసిన తాజా నివేదిక ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించింది.దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం, హైపర్‌స్కేల్ క్లౌడ్ విస్తరణ, సంస్థల నుంచి డిమాండ్ అధికమవ్వడం వంటి కారణాలతో భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాలకు కీలక కేంద్రంగా మారుతోందని నివేదిక పేర్కొంది. ఈ వృద్ధికి ముంబై, హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, పుణె, బెంగళూరు వంటి నగరాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి.ఈ మార్పుపై కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సరాఫ్ మాట్లాడుతూ.. "ప్రస్తుతం ప్రపంచ డేటా సెంటర్ రంగం వృద్ధిలో కొత్త దశకు చేరుకుంది. ఇక్కడ డిమాండ్‌తో పాటు విద్యుత్ లభ్యత, మౌలిక సదుపాయాల సంసిద్ధత, నిర్మాణ సామర్థ్యం అత్యంత కీలకంగా మారాయి" అని వివరించారు. ఈ మార్పులకు అనుగుణంగా భారత్ పటిష్ఠమైన స్థితిలో ఉందని, బలమైన డిమాండ్, విస్తరిస్తున్న డెవలప్‌మెంట్ పైప్‌లైన్, బహుళ నగరాల పర్యావరణ వ్యవస్థ దీనికి దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు.

గ్లోబల్ డేటా సెంటర్ మార్కెట్‌లో హైదరాబాద్‌కు 9వ ర్యాంక్

భారత డేటా సెంటర్ల మార్కెట్‌కు ముంబై నగరం కేంద్రంగా నిలుస్తోంది. 2026 చివరి నాటికి ఈ నగరం 1 గిగావాట్ కార్యాచరణ సామర్థ్యాన్ని అధిగమిస్తుందని అంచనా. ఇక హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ ఎన్‌సీఆర్, పుణె వంటి ద్వితీయ శ్రేణి మార్కెట్లు కూడా ఈ వృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనే టాప్ సెకండరీ మార్కెట్‌గా, ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదో స్థానంలో నిలిచిందని నివేదిక ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఇది డేటా సెంటర్ల ల్యాండ్‌స్కేప్‌లో హైదరాబాద్ ప్రాముఖ్యతను స్పష్టం చేస్తోంది. మరోవైపు బెంగళూరును తృతీయ శ్రేణి మార్కెట్‌గా నివేదిక వర్గీకరించింది.

భారతదేశ దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళికలు కూడా ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. భవిష్యత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆపరేటర్లు పెద్ద ఎత్తున భూములను సేకరిస్తున్నారు. ప్రస్తుతం 10.5 గిగావాట్లకు పైగా సామర్థ్యం ఇంకా భూమి దశలోనే ఉందని, ఇది రాబోయే రోజుల్లో భారీ అభివృద్ధికి సంకేతమని నివేదిక పేర్కొంది.

# చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు.

చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

# బాదంపప్పు బాగోతాలు- 5

- అనుమానాల నీడ..?
- టౌన్ స్టేషన్‌లో నిఘా భయం?
- సొంత శాఖలోనే ఉద్యోగులపై బాదంపప్పు అనుమానాల నీడ..?
- తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో అసాధారణ నిశ్శబ్దం వెనుక కారణాలేమిటి..?
- సమాచార లీకులపై బాదం పప్పు కు అంతర్గత ఆందోళన పెరిగిందా..?
- మీడియా ప్రతినిధుల ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారా..? అలా
- చేస్తే లీగల్ గా ఏం జరుగుతుందో తెలుసా..?
- అధికార వ్యవస్థలో విశ్వాస సంక్షోభం నెలకొంటోందా..?
- ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు..?




**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/ తాడేపల్లిగూడెం, మే 27:** ఒకప్పుడు క్రమశిక్షణ, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలిచిన పోలీస్ శాఖలో ఇప్పుడు అనుమానాల మేఘాలు కమ్ముకుంటున్నాయా..? తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ చుట్టూ ఇటీవల వినిపిస్తున్న చర్చలు ఇదే ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి.

స్టేషన్‌లో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలు, కొంత సమాచారం బయటకు వస్తుండటంతో "ఎక్కడో లీకేజీ జరుగుతోంది" అనే అనుమానం కొందరు అధికారుల్లో పెరిగిందనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సొంత సిబ్బందిపైనే నిఘా పెరిగిందని, కొందరిపై ప్రత్యేక దృష్టి పెట్టారనే చర్చలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

అయితే ఈ ప్రచారాల వెనుక వాస్తవం ఏమిటి..? నిజంగానే సమాచార లీకులపై ఆందోళన ఉందా..? లేక ఇది అంతర్గత విభేదాల ప్రతిఫలమా..? అనే ప్రశ్నలకు సమాధానాలు మాత్రం ఇంకా బయటకు రావాల్సి ఉంది.

ఇదే సమయంలో మీడియా ప్రతినిధుల ఫోన్ కాల్స్‌పై నిఘా ఉందనే వార్తలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం...

ఇదే సమయంలో పెన్ పవర్ ప్రతినిధులు, ముఖ్యంగా ఈ కథనాలపై పనిచేస్తున్న జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని న్యాయ నిపుణులు సూచించారు.. వ్యక్తిగత గోప్యత, కమ్యూనికేషన్ భద్రత పై చట్టబద్ధ అనుమతులు లేకుండా ఎవరైనా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడితే అది తీవ్రమైన న్యాయపరమైన సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

అధికార వ్యవస్థలో పరస్పర విశ్వాసం దెబ్బతింటే దాని ప్రభావం పరిపాలనపై పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇస్తారా..? లేక ఈ అనుమానాలు మరింత పెరుగుతాయా..? అనేది వేచి చూడాల్సి ఉంది.

**ఎపిసోడ్ -15**

**ఎమ్మార్వో రాసలీలలు**

**బుజ్జి కోసం పెంటపాడు నుండి తాడేపల్లి గూడెం వస్తున్నాడా..?**

**మాన్యువల్ ఎఫ్.ఏం.సీ సంగతి ఏంటి చిలక్కొట్టుడు సునీల్..?**

**శాఖపరమైన చర్యలు ఉంటాయా..?**

**చదువుతూనే ఉండండి పెన్ పవర్... ప్రశ్నించడం మన హక్కు**

# ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవలి ఎన్నికల విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని, అందుకే ఈ మహానాడును వారికి అంకితం చేస్తూ 'మహిళా మహానాడు'గా ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన మహానాడు సభలో ఆయన మాట్లాడుతూ, మహిళలు, యువత భవిష్యత్తే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'స్త్రీ శక్తి' ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'దీపం 2.0' కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. రానున్న రోజుల్లో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జెన్ జీ, జెన్ ఆల్ఫా తరం ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఏఐ, ఏరోస్పేస్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక రంగాలకు ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారానే 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని అన్నారు. ఫైటర్ జెట్, బుల్లెట్ మోటార్‌సైకిల్ వంటి ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసిందని చంద్రబాబు వెల్లడించారు. తమ పార్టీ వచ్చే ఎన్నికల కోసం కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు

- మొదటి పేజి తరువాయి

కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓటరు జాబితా సవరణ కేవలం ఎన్నికల్లో పాల్గొనేందుకు మాత్రమే పరిమితమని పేర్కొంది. ఓటరు జాబితాలో పేరు చేర్చాలా? వద్దా? అని నిర్ణయించే అధికారం మాత్రమే ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేసింది. అంతేకానీ ఒక వ్యక్తి పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు ఈసీకి లేదని తెలిపింది.

**అనుమానిత పేర్లు కేంద్రానికి**

పౌరసత్వంపై అనుమానంతో ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి పేర్లను మాత్రం కేంద్ర హోం శాఖకు పంపాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ వివరాలను నాలుగు వారాల్లోగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో గత కొంతకాలంగా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెరపడింది.

**ఎన్నికలలోపే తేల్చాలి**

కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలను అందుకున్న తర్వాత పౌరసత్వ చట్టం 1955 ప్రకారం ఆయా వ్యక్తుల పౌరసత్వ క్లెయిములపై విచారణ జరపాలని కోర్టు పేర్కొంది. తదుపరి అసెంబ్లీ లేదా స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఒకవేళ విచారణలో వారు భారత పౌరులని తేలితే వెంటనే వారి పేర్లను మళ్లీ ఓటరు జాబితాలో పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

## ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ.. పలు విజ్ఞప్తులు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కలిశారు. తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానితో 20 నిమిషాల పాటు సమావేశమైన ముఖ్యమంత్రి, తమిళనాడుకు సంబంధించిన వివిధ అంశాలపై విజ్ఞప్తి చేశారు. నెదర్లాండ్స్ నుంచి ఇటీవల పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు.మేకెదాటు ప్రాజెక్టుకు కర్ణాటకకు అనుమతి ఇవ్వవద్దని ప్రధానిని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తమిళనాడులోని దిగువ ప్రాంతాల్లో నీటిలభ్యతపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు.విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో వందేమాతరం గీతాన్ని మొదట పూర్తిస్థాయిలో ఆలపించారు.

ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, తమిళ గీతాన్ని ఆలపించారు. ఈ నేపథ్యంలో విజయ్ తొలుత రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు.కర్ణాటక, తమిళనాడు

రాష్ట్రాల సరిహద్దుల్లో ఏకపక్షంగా ఏ ప్రాజెక్టు నిర్మించినా అది కావేరీ జల ట్రైబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధాని మోదీ దృష్టికి సీఎం విజయ్ తీసుకువచ్చారు. అలాంటి మేకెదాటు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించకూడదని కోరారు. ఈ మేరకు జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని కోరారు.

## ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు

- మొదటి పేజి తరువాయి

ప్రత్యేక పరిస్థితుల్లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నాం. మనం హైబ్రిడ్ మోడల్ అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంట. ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు" అని స్పష్టం చేశారు.

**లెజెండ్... అన్న ఎన్టీఆర్!**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారు దేశానికి లెజెండ్. తెలుగువారి ఆత్మ గౌరవం, తెలుగు వారి పౌరుషం ఎన్టీఆర్. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయన ట్రెండ్ ఫాలో అవ్వలేదు.. ట్రెండ్ సెట్ చేశారు. ఆయన రికార్డులు బద్దలు కొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదు. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. 2 రూపాయలకు కిలో బియ్యం, పెన్షన్, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, పటేల్-పట్వారీ విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు వంటివి ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. స్త్రీశక్తిని మొదట గుర్తించింది, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది, మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ పెట్టింది, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్... అని లోకేశ్ ప్రశంసించారు.

## ఎబోలా ముప్పు: భారత్‌లో లేదు.. కానీ నిఘా తీవ్రం!

- మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో నిఘాను తీవ్రం చేసింది. విమానాశ్రయాలు, సరిహద్దుల్లో తనిఖీలను పటిష్ఠం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని కేంద్ర ఆరోగ్య శాఖ భరోసా ఇచ్చింది.

బెంగళూరులో అనుమానిత కేసు నెగెటివ్

ఇటీవల ఉగాండా నుంచి కర్ణాటకకు వచ్చిన ఓ వ్యక్తికి ఒళ్లు నొప్పులు రావడంతో అధికారులు ముందస్తు జాగ్రత్తగా బెంగళూరులో ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వ్యక్తి నుంచి సేకరించిన నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. ఆ పరీక్షల్లో అతనికి ఎబోలా నెగెటివ్ అని తేలడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆఫ్రికా నుంచి వచ్చారనే కారణంతోనే ఈ ముందస్తు పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు స్పష్టం చేశారు.

**విమానాశ్రయాల్లో గట్టి నిఘా**

ప్రస్తుత గ్లోబల్ హెల్త్ ప్యాటర్న్‌ను గమనిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం అన్ని రకాల పబ్లిక్ హెల్త్ ప్రొటోకాల్స్‌ను అమలు చేస్తోంది. దేశంలోకి వైరస్ ప్రవేశించకుండా ఎంట్రీ పాయింట్లు, అంతర్జాతీయ విమానాశ్రయాల వద్ద నిరంతర స్క్రీనింగ్ ప్రక్రియను కొనసాగిస్తోంది. వైరస్ ముందస్తు గుర్తింపు కోసం దేశవ్యాప్త రెస్పాన్స్ మెకానిజంను మరింత బలోపేతం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**ఆఫ్రికాలో విస్తరణ**

మరోవైపు ఆఫ్రికా ఖండంలో బుండిబుగ్యో ఎబోలా వేరియంట్ తీవ్రత భయాందోళనలు కలిగిస్తోంది. కాంగోలో ఇప్పటివరకు 101 అధికారిక కేసులు, 10 మరణాలు నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధినేత టెడ్రోస్ అధానోమ్ తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో మరో 900కి పైగా అనుమానిత కేసులు, 220 మరణాలు పరిశీలనలో ఉన్నాయని, వైరస్ ఉద్ధృతి అంచనాలకు మించి ఉందని హెచ్చరించారు. పొరుగు దేశమైన ఉగాండాలోనూ ఇద్దరు వైద్య సిబ్బందితో కలిసి మొత్తం ఏడు కేసులు నమోదయ్యాయి.

# వృధాగా పోతున్న నీరు !



**ఏలూరు మే 27 పెన్‌పవర్** :ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం పంచాయితీ కార్యాలయం పక్కవీధిలో తాగునీటిపైపు పగిలి నీరు గత వారం రోజులుగా వృధాగా పోతోంది.దీనిపై పంచాయితీ అధికారులు పట్టించుకోవడంలేదని స్దానికులు చెబుతున్నారు. పగిలిన పైపు లైన్ తొలగించి కొత్త పైపు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఉమామహేశ్వరం ఇనాం గ్రామంలో 39 మంది రైతులకు 83.64 ఎకరాల ఇనాం భూములపై రైతువారి పట్టాల పంపిణీ





- రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి
- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 27:**పెంటపాడు మండలం ఉమామహేశ్వరం (ఇనాం గ్రామం)లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ అర్హులైన రైతులకు రైతువారి పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని 39 మంది రైతులకు మొత్తం 83.64 ఎకరాల ఇనాం భూములకు సంబంధించిన రైతువారి పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు భూ హక్కులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పరిశీలన అనంతరం ఎంపిక చేసి పట్టాలు జారీ చేశామని పేర్కొన్నారు. త్వరలోనే రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆన్‌లైన్ నమోదు పూర్తైన వెంటనే అడంగల్ రికార్డుల్లో భూ యజమానుల పేర్లు నమోదవుతాయని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకూ తప్పులులేని పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇనాం భూముల సమస్య పరిష్కారంలో గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది అందించిన సహకారానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భూములకు సంబంధించిన సందేహాలు ఉంటే సంబంధిత మండల తహసీల్దార్‌ను సంప్రదించాలని రైతులకు సూచించారు.

తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా 39 మంది రైతులకు రైతువారి పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ పట్టాల ద్వారా రైతులకు భూములపై పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, తద్వారా బ్యాంకు రుణాలు, పంట పెట్టుబడి సాయం, ఇతర ప్రభుత్వ పథకాలు సులభంగా పొందగలరని తెలిపారు. అదేవిధంగా ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1.96 లక్షలు అందజేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని వికలాంగులకు పింఛన్లు నిరంతరంగా అందేలా దాతల సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఇన్‌చార్జి ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ సునీల్ కుమార్ చేతుల మీదుగా రైతులకు పట్టాలు అందజేశారు.

కార్యక్రమానికి ముందుగా గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గ్రామంలోని చిన్నారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోలాటం ఆడి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల తహసీల్దార్ సునీల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, వీఆర్వోలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పర్యావరణ నిబంధనలు పాటించని పరిశ్రమలపై ఉక్కుపాదం

- గోదావరి కాలుష్య నివారణే ధ్యేయం గా స్పెషల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు
- మురుగు నీరు నదిలోకి వస్తే యజమానులు నేరుగా జైలుకే
- రూ. 8,500 కోట్లతో 2027 గోదావరి పుష్కరాల ప్రణాళిక
- మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండు రోజుల నగర పర్యటన విజయవంతమైందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం హుకుంపేట కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి పుష్కరాల కోసం పంచాయతీరాజ్ శాఖ నుండి రూ.100 కోట్లు మంజూరు చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కన్నులు దుర్గేష్ అభినందనలు తెలిపారు.


పవన్ కళ్యాణ్ పర్యటన రాజకీయంగాను అధికార యంత్రాంగంలోనూ సరికొత్త స్ఫూర్తి, జవాబుదారీతనం వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను సమర్థవంతంగా నిర్వహించాలనే అంశంపై పూర్తి స్పష్టత, ఒక ఖచ్చితమైన రోడ్ మ్యాప్ సిద్ధమైందని, కాలుష్య రహితంగా పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం కొన్ని కీలక సూచనలు చేశారు. నాయకుడి ఆలోచనకు తగ్గట్టుగా, శాఖా మంత్రిగా ఆ సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజా సంక్షేమ సంకల్పమని సమాధానమిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా నల్లాఛానల్ నుండి గోదావరిలోకి డిశ్చార్జ్ అవుతున్న కాలుష్యాన్ని చూసి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారని, ఈ క్రమంలో గోదావరి కాలుష్య నివారణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ను నోడల్ ఏజెన్సీగా చేస్తూ, వివిధ శాఖల అధికారులతో కూడిన 'స్పెషల్ టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే పేరుతో సంబంధిత జీవో విడు దలయిందని తెలిపారు.త్వరలోనే సమగ్రమైన 'పొల్యూషన్ ఆడిట్' నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

స్థానిక వనరులు, సంపదను వినియోగించుకొని ధనార్జన చేస్తున్న కంపెనీలకు మంత్రి దుర్గేష్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఆంధ్రా పేపర్ మిల్లు' వ్యర్థాల తీవ్రతపై ఎఫ్ల్యుయెంట్ ట్రీట్ మెంట్ చేసే గోదావరిలోకి నీళ్లు వదులుతున్నామని దొంగమాటలు చెబుతున్నా రన్నారు. నీటి గాఢతను చెక్ చేస్తే పీహెచ్ విలువ 7 కంటే ఎక్కువగానే ఉంది. బాధ్యతారాహిత్యంగా ఉన్నారో స్పష్టమవుతోంది. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ఆంధ్రా పేపర్ మిల్లు కట్టాల్సిన రూ. 13 కోట్ల బకాయిలను నేటికీ కట్టలేదని, ఇకపై ఉపేక్షించే ప్రసక్తి లేదని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పరిశ్రమలు గానీ, ఇతరులు గానీ మురుగును నేరుగా నదిలోకి వదిలితే , చట్టప్రకారం నేరుగా జైలుకు పంపే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. 13 నెలల్లో గోదావరి పుష్కరాలు 9 నెలల కాలం మాత్రమే అందుబాటులో ఉందని, పుష్కరాలు జరిగే 6 జిల్లాల పరిధి కోసం దాదాపు రూ. 8,500 కోట్లతో భారీ ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం లు ప్రత్యేక శ్రద్ధ వహించి పుష్కరాలను నిర్వహించి నిధులు సమకూర్చాలని కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

గోదావరి పుష్కరాలు జరిగే 6 జిల్లాల్లో పంచాయతీరాజ్ శాఖ తరపున రూ. 100 కోట్ల నిధులు ఇచ్చేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ చూపించడం సంతోషకరమన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈసారి పుష్కరాలను పూర్తిగా 'ప్లాస్టిక్ రహితం'గా నిర్వహించాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. గోదావరిని తల్లిగా భావించి వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. ఒక మోడల్ ఘాట్ ను ఏర్పాటు చేసి, అన్ని ఘాట్లను తీర్చిదిద్దుతామన్నారు.

పుష్కర భక్తుల కోసం హోమ్ స్టేలు, టెంట్ సిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. . "ఏ ఘాట్‌లో స్నానం చేసినా ఒకే పుణ్యఫలం లభిస్తుందని భక్తులకు అవగాహన కల్పిస్తూ భక్తుల రద్దీని నియంత్రిస్తాం. ఏ ఘాట్ లో స్నానం చేసినా పుణ్యం వస్తుందని ప్రజలకు తెలపాలని కోరారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న విజ్జేశ్వరం – సిద్ధాంతం ఏటిగట్టు రహదారి (33 కి.మీ) అభివృద్ధికి రూ. 66 కోట్లతో డిప్యూటీ సీఎంకు ప్రతిపాదనలు ఇచ్చామని మంత్రి తెలిపారు.




# తెలుగుదేశం కార్యకర్తల పండుగ మహానాడు







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 27.**డిజిటల్ మహానాడు సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) నియోజకవర్గంలో ని 11 క్లస్టర్లు సందర్శించి నాయకులు మరియు కార్యకర్తలతో మమైక్యమయ్యారు. ఈ కార్యక్రమంలో బాబ్జి మాట్లాడుతూ యుగపురుషుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుఅని కొనియాడారు. ఆయన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. సినీ నటుడుగా ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్ అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం అందించారని గుర్తు చేశారు. పటేల్ పట్వారి వ్యవస్థకు చరమగీతం పేర్కొన్నారు.

మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఆయా వర్గాల్లోని ఎంతోమంది ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నట్లు గుర్తు చేశారు. అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కార్యక్రమాలను నేటికీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన తదనంతరం దేశంలో అత్యంత విశ్వసనీయత, సమర్థత కలిగిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు పాలసీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాలనలో మార్పు తీసుకొచ్చి రైతాంగానికి 48 గంటల్లోనే ధాన్యం సొమ్ములు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని రూ.15 వేల వరకు పింఛన్ అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందన్నారు. తెలంగాణ, హర్యానాలోనే రూ.2వేలు పైబడి అందిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణం అన్నారు. క్లస్టర్ వారీగా తీర్మానాలు కేంద్ర కార్యాలయానికి పంపిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పెంటపాడు మరియు రూరల్ మండలం అధ్యక్షులు , క్లస్టర్ యూనిట్ మరియు భూత్ ఇన్చార్జిలు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పసుపు జెండా తెలుగోళ్ల ఆత్మగౌరవం

## మహానాడు వేడుకలను జయప్రదం చేయాలి: ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 27:** భారత ప్రజలకు జాతీయ జెండా ఎంత ప్రాముఖ్యమో, తెలుగువారికి పసుపు జెండా అంతటి ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరంలోని ఆర్‌పి ఫంక్షన్ హాల్లో క్లస్టర్ స్థాయిలో నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీతో కలిసి మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ, తెలుగువారి అభివృద్ధి చరిత్రలో తెలుగు దేశం పార్టీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి, సామాజిక సాధికారతకు పునాది వేసిన పార్టీ తెలుగుదేశమని పేర్కొన్నారు. ప్రతి వర్గం అభ్యున్నతికి, సుస్థిర అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందంజలో ఉందన్నారు.

మహిళల సంక్షేమం కోసం "తల్లికి వందనం" పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు భారీ స్థాయిలో ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. "దీపం–2" పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, "స్త్రీ శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా కోట్లాది మహిళలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం "శక్తి యాప్"ను ప్రత్యేక ఫీచర్లతో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళా సాధికారతకు తెలుగు దేశం పార్టీ ఎప్పటినుంచో ప్రాధాన్యం ఇస్తోందని, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం నుంచి మహిళా విశ్వవిద్యాలయాల స్థాపన వరకు అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీలు, మహిళా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు అందిస్తున్నట్లు చెప్పారు. మహానాడు వేడుకలు నారా లోకేష్ యువ నాయకత్వానికి, ఎన్టీఆర్ ఆశయాలకు నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు మహానాడు ద్వారా జిల్లాకు అవసరమైన అభివృద్ధి అంశాలపై తీర్మానాలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, తెలుగు యువత నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ గా కన్నబాబు కు మరో అరుదైన అవకాశం.

✸ కన్నబాబు అభిమానుల్లో ఆనందాల వెల్లువ...





**గోకవరం పెన్ పవర్ మే 27 :--** గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామానికి చెందిన కన్నబాబుకు తెలుగుదేశం పార్టీ నుండి మరో అరుదైన అవకాశం లభించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గా ప్రశాంత్ కుమార్ హాలోనేన్ (కన్నబాబు)ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కన్నబాబు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గోకవరం క్లస్టర్ వన్ ఇన్చార్జ్ గా, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గా ఉన్న కన్నబాబు ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజక వర్గానికి టిడిపి అబ్జర్వర్డ్ గా నియమించడంతో పార్టీ ఆదేశానుశారం కన్నబాబు బాధ్యతలను స్వీకరించి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ను మర్యాదపరంగా కలిశారు. అనంతరం కొత్తపేట నియోజవర్గంలోని మహానాడు కార్యక్రమాలను కన్నబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు ఉండేలా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తు ను ముందుగా చూసే విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడని కన్నబాబు అన్నారు. జగ్గంపేట శాసన సభ్యులు, జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సారధ్యం లో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధిపదంలో సాగు తుందన్నారు. వీరి నాయకత్వంలో పనిచేయడానికి ఎంతో గర్వంగా ఉందని కన్నబాబు తెలిపారు.

## వేగ నిరోధకాలు..గుర్తించలేక ప్రమాదాలు



**ఏలూరు మే 27 పెన్‌పవర్ :**ఏలూరు నుండి కొత్తూరు,పెదపాడు మీదుగా రహదారులు భవనాల శాఖ అధికారులు ఇటీవల తారు రోడ్లు వేశారు. కొత్తూరు నుండి పెదపాడు వరకు 10 కి.మీ. మేర,ఏలూరు నుండి గాలాయిగూడెం వరకు అక్కడ వేసిన అక్కడ ఏర్పాటు చేసిన వేగనిరోధకాలు ప్రమాదకరంగా మారాయి. వాటిని వాహన చోదకులు గుర్తించందుకు తెలుపు,పసుపు రంగుల పెయింట్ తో సిగల్స్ గుర్తు ఏర్పాటు చేయలేదు. వేగంగా వెళ్తున్న క్రమంలో చోదకులు వాటిని గుర్తించలేక అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఏలూరుకు చెందిన ఉద్యోగి ద్విచక్ర వాహనంపై వెళ్తూ వాటిని గుర్తించలేక జరిగిన రోడ్ ప్రమాదంలో మృతి చెందారు. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ అధికారులు వేగ నిరోధకాలకు తెలుపు పసుపు రంగులతో పెయింటిగ్‌తో సిగల్స్ గుర్తు ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఈ విషయాన్ని రోడ్లు భవనాల శాఖ డిఈఈ తో పెన్ పవర్ ప్రస్తావించగా వేగ నిరోధకాలు వద్ద వాహనదారులు దూరంగా ఉన్నా గుర్తించేలా సిగల్స్ గుర్తులు వేయనున్నట్లు తెలిపారు

## నిరంతరం కొనసాగుతున్న బొలిశెట్టి దాతృత్వం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 27:**శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. ఆయన దాతృత్వంతో బుధవారం పలువురికి ఆర్థిక సహకారం అందించారు. ఇటీవల మరణించిన స్థానిక 12వ వార్డుకు చెందిన బొలిశెట్టి సుబ్బారావు భార్య వరలక్ష్మి కి రూ.50,000 లు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో నల్లగంచు రాంబాబు , పాలూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. 20వ వార్డుకు చెందిన చామన రామ లక్ష్మణరావు కంటి ఆపరేషన్ నిమిత్తం పి4 కార్యక్రమంలో భాగంగా తన సొంత నిధుల నుండి రూ.5,000 ఆర్థిక సహాయం అందించి, వారి చికిత్సకు అండగా నిలిచారు. ఆపద సమయంలో సహాయం అందించిన ఎమ్మెల్యేకు చామన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణానికి చెందిన కాసగాని సత్యసాయి మణికంఠ మోహన్ అనే బాలుడి తల్లిదండ్రులు ఇద్దరూ మరణించడంతో, ప్రస్తుతం తన తాతమ్మల వద్ద పోలవరం నియోజకవర్గంలో నివసిస్తున్నాడు.

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి, పి4 కార్యక్రమంలో భాగంగా బాలుడికి రూ.2,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు, అతని చదువుకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. బాలుడికి అండగా నిలిచి, అతని భవిష్యత్తుకు భరోసా కల్పించారు.

## 18 ఏళ్లు నిండిన యువత ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి






✸ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

✸ కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం, పెన్ పవర్, మే 27:**పోలవరం జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటర్ కార్డులకు దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని కె. దినేష్ కుమార్ సూచించారు. బుధవారం గంగవరం మండలం లక్కొండ గ్రామంలో నిర్వహిస్తున్న ఓటర్ ఎలక్ట్రోల్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన వారు ఆన్‌లైన్ లేదా మాన్యువల్ విధానంలో ఓటర్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రతి అర్హుడు తన ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2022 సంవత్సరానికి సంబంధించిన ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఓటర్ కార్డుల్లో పేర్లు, ఫోటోలు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు ఉన్నట్లయితే దరఖాస్తుల ద్వారా సవరణలు చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో మరణించిన వారి వివరాలను సర్వే ద్వారా సేకరించి, సంబంధిత కుటుంబ సభ్యులతో ధృవీకరించిన అనంతరం ఓటరు జాబితా నుంచి తొలగించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఓటర్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు కోల్పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామం లోని మీసేవ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, తహసీల్దార్ సిహెచ్. శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తన గుళికల తయారీ నిర్వహించిన ఏ పి సి ఎన్ ఎఫ్ బృందం.





**గోకవరం పెన్ పవర్ మే 27 :--**గోకవరం మండలం వీర్లంకపల్లి గ్రామంలో రామకృష్ణ గార్డెన్ లో రైతు సాధికార సంస్థ ( ఏ పి సి ఎన్ ఎఫ్ ) ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి వ్యవసాయ విత్తన గుళికల తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఎఫ్ ఏ కృపావతి హాజరై మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో రైతులు పి ఎమ్ డి ఎస్ విధానంలో మినుములు, పెసర్లు, బొబ్బర్లు, జొన్నలు, శనగలు, జీలుగా వంటి విత్తనాలతో విత్తన గుళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తొలకరి వర్షాలకు ముందుగా ఈ విత్తన గుళికలను పొలాల్లో చల్లడం ద్వారా విత్తనాలు ఆరోగ్యకరంగా మొలకెత్తడమే కాకుండా, విత్తనాల ద్వారా వచ్చే తెగుళ్లను కూడా అరికట్టవచ్చని తెలిపారు. అలాగే వర్షాల సమయంలో విత్తనాలు పాడవకుండా మంచి మొలక శాతం పొందేందుకు ఈ గుళికలు ఎంతో ఉపయోగకరమని వివరించారు. విత్తన గుళికల తయారీ విధానాన్ని వివరిస్తూ ఐదు రకాల విత్తనాలను ఎంపిక చేసి బంకమట్టి, బూడిద, ఘనజీవామృతం, బీజామృతం మరియు తగినంత నీటితో కలిపి గుళికలు తయారు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ క్యాడర్లు అందరూ కలిసి 600 కేజీల విత్తనాలు ఒక బ్లాక్ కింద కంఫర్ట్ బ్లాక్ విత్తన గుళికలు తయారు చేశారు. ప్రతి రైతు ఈ విధానాన్ని అనుసరించి తమ పొలాల్లో విత్తన గుళికలను వినియోగించాలని కోరారు.

గోల్డెన్ బయోలెటరు తయారీ మరియు ఉపయోగాల గురించి కేడర్ అందరికీ తెలియజేయడం జరిగింది. ఒక్కొక్కరు 20 మందితో ఈ గోల్డెన్ బయో లీట్టర్ తయారు చేయాలని చెప్పడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం టీ యల్, ఎఫ్ ఎమ్ టీలు, వీ ఏ ఏ లు,వి హేచ్ ఏ లు మరియు ఐ సీ ఆర్ పీ లు, మెంటర్ మరియు ఫార్మర్ సైంటిస్టులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా అంతర్గత కాలువల నిర్మాణం

- పట్టించుకోని సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులు




**ఏలూరు మే 27 పెన్‌పవర్** :ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో గ్రామంలో 10 అంతర్గత సీసీ డ్రైన్ల నిర్మాణానికి మండల పరిషత్ నిధులు మంజూరయ్యాయి.ఆనిధులతో మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ విభాం అధికారుల నిర్మిస్తున్న కాలువల నిర్మాణపు పనులు సచివాలయ ఇంజనీరింగ్ సహాయకుల పర్యవేక్షణ లేక పోవడంతో ఇష్టానుసారంగా జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీ నిర్మాణానికి వేసిన మార్కింగ్‌కు అనుగుణంగా కాకుండా వంకర టింకరగా నిర్మిస్తున్నారని,ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది,సచివాలయం ఇంజనీరింగ్ సహాయకుల పర్యవేక్షణ లేక పోవడంతో గుత్తేదారు పనులు ఇష్టానుసారంగా డ్రైన్ల నిర్మాణం చేస్తున్నారని,మండల పర్యవేక్షణాథికారులు,ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో డ్రైన్ల నిర్మాణాలు పలు మలుపులు తిరిగి నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆర్.డ.బ్ల్యూఎస్ డివిజన్ స్థాయి అధికారులు పరిశీలించి కాలువ నిర్మాణం మెలికలు తిరగకుండా నిటారుగా నిర్మాణం సాగేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

## ఆగస్టు 2026 నాటికి 2021 గృహాల లక్ష్యం పూర్తి చేయాలి

- స్టేజ్ కన్వర్షన్ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేయాలి
- కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 27:**ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ, పీఎం జన్మన్ పథకాల కింద నిర్మాణంలో ఉన్న గృహాలను ఆగస్టు 2026 నాటికి పూర్తి చేయడానికి అధికారులు లక్ష్యబద్ధంగా పనిచేయాలని కె. దినేష్ కుమార్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పోలవరం జిల్లాకు మొత్తం 3,199 గృహాల పూర్తి లక్ష్యాన్ని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో పీఎంఏవై గ్రామీణ పథకం కింద 1,156 గృహాలు, పీఎం జన్మన్ పథకం కింద 2,043 గృహాలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 11,607 గృహాలు మంజూరుకాగా, అందులో 4,815 గృహాలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 5,768 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో బీబీఎల్ దశలో 1,846 గృహాలు, బీఎల్ దశలో 1,272 గృహాలు, ఎల్ఎల్ దశలో 2 గృహాలు, ఆర్ఎల్ దశలో 2,648 గృహాలు ఉన్నాయని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ఆర్ఎల్ దశలో ఉన్న 646 గృహాలు, ఎల్ఎల్ దశలో ఉన్న 866 గృహాలు, బీఎల్ దశలో ఉన్న గృహాలలో 40 శాతం పూర్తిచేసి మొత్తం 2,201 గృహాలను ఆగస్టు 2026 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ, లేఅవుట్ వారీగా నెలవారీ లక్ష్యాలు నిర్ణయించి క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. హౌసింగ్, గ్రామీణాభివృద్ధి, గ్రామ వార్డు సచివాలయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదనపు ఆర్థిక సాయం పొందినా పనులు ప్రారంభించని లబ్ధిదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఆప్షన్-3 గృహాల నిర్మాణంపై లేబర్ ఏజెన్సీలతో నిరంతరం సమీక్షలు నిర్వహించాలని, పనితీరు సరిగా లేని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాకు నిర్దేశించిన గృహాల లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.




# ఘనంగా మహానాడు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 27;** మహానాడు కార్యక్రమం టిడిపి శ్రేణుల్లో ఎంతో ఉత్సాహం ఇచ్చిందని, పండుగ వాతావరణం నెలకొనే ఉందని టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి అన్నారు. బుధవారం జీలుగుమిల్లిలో సుంకవల్లి సాయి పొగాకు బేరన్లు వద్ద మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండే పార్టీ అధిష్టానం మేరకు నడుచుకోవాలని అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆళ్ల అంజయ్య, సిరి వెంకటేశ్వరరావు, గంధం వెంకటేశ్వరరావు, ఏ ప్రసాదు, ఏ ప్రభాకర్, ఎంపీటీసీ నాలి శ్రీను, తోట బాలు, వెలగల అజయ్, గారపాటి శ్రీను, పీతల వెంకటేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 27;** పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం సహాయనిది పథకం ఎంతో కీలకమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం బరంకులపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 మంది లబ్ధిదారులకు గాను రూ 14- 81 లక్షలు విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు ప్రజల ఆరోగ్య సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనీతి ఒక భరోసాగా మారిందని అన్నారు నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఘనంగా కోరుకొండ మండలంలో పసుపు పండుగ..

- బూరుగుపూడి పార్టీ కార్యాలయం, నరసాపురం, శ్రీరంగపట్నం గ్రామాలలో..
- తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి..





**కోరుకొండ, పెన్ పవర్, మే 27:** కోరుకొండ మండలంలోని నరసాపురం, శ్రీరంగపట్నం, బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు పసుపు పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజిల్ వేడుకగా మినీ మహానాడు కస్టర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సాహంగా తమ్ముళ్లు వేడుకల్లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం మూడు గ్రామాలలో మొదటిగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి డిజిటల్ స్క్రీన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆసక్తిగా తిలకించారు. ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త తమ ఐడి కార్డు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. కస్టర్ ఇంచార్జ్ రొంగల శ్రీను, అడపా వీరబాబు,కంటే కేశవరావు దిండి మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా డిజిటల్ మహానాడు నిర్వహించారు. మూడు గ్రామాలలో వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు చక్కటి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల అధ్యక్షులు దూది కాంతారావు, మార్ని రాము,మార్ని బుజ్జి, పీతా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం లో మహద్వైభవంగా ప్రారంభమైన

# శ్రీ ఆదిశంకరాచార్య "వేదపాఠశాల"





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 27.**స్థానిక శంకరమఠం ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం లో వేదపాఠశాల ప్రారంభం అయినది, విద్యార్థులు వేదపాఠశాల నుండి శంకరమఠం కి వెళ్లి శంకరాచార్య స్వామి వారికి, శ్రీ ఉమాచంద్రమౌళీశ్వర స్వామివారికి, శ్రీ సర్వమంగళా సమేత యోగలింగేశ్వర స్వామివారికి నమస్కరించి వచ్చారు, ఈ సందర్భంగా శంకరమఠం లో వేంచేసి ఉన్న శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి శ్రీ సర్వ మంగళ అమ్మవారికి, శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారికి విశేష అర్చనలు జరిగాయి. అమ్మవారికి విశేష కుంకుమార్చనలు జరిగాయి. ఈ వేదపాఠశాలలో కృష్ణ యజుర్వేదం, స్మార్తం కోర్సులు ఉంటాయని గురువులు తెలిపారు, 11 మంది విద్యార్థులకు కొట్టు సత్తిబాబు విద్యార్థులకు పంచె,కండువాలు అందజేశారు, జోశ్యుల పాండురంగ శాస్త్రి 4 లక్షల రూపాయలు విద్యార్థుల భోజనాలకు అందజేశారు,ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## మార్గమధ్యంలో 108 లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం..



**అడ్డతీగల, పెన్ పవర్, మే 27:**అడ్డతీగల మండలం డి.పోలవరం గ్రామం లో పంగి.పేరమ్మ అనే మహిళకు పురిటినొప్పులు విపరీతం గా రావటం తో ఆశావర్కర్ కొలికేల. విజయ 108 కాల్ చెయ్యగా, హుటాహుటిన చేరుకున్న 108 వాహనం బయలుదేరి వెళ్ళగా, పేటెంట్ 108 వాహనంలో రావడానికి నిరాకరింరు. అని 108 సిబ్బంది తెలిపారు. పేషెంట్ మొండికేసినప్పటికీ 108 సిబ్బంది పేషెంట్ ను వారి కుటుంబ సభ్యులను నచ్చజెప్పి 108 వాహనంలో ఎక్కించుకొని బయలుదేరారు, తీసుకొని వచ్చే మార్గం మధ్యశీ లో గర్భిణీకి నొప్పులు ఎక్కువ అవ్వడం తో మార్గం మధ్యలోనే ఈ ఎం టి అన్నిక. లక్ష్మీ ఆశా వర్కర్ మరియు పైలెట్ చందు సహాయం తో సుఖ ప్రసాదం చెయ్యడం జరిగింది అని 108 సిబ్బంది తెలిపారు. తల్లి ఆడ శిశువు కి జన్మ నించింది తల్లి బిడ్డ క్షేమం గా ఉండటం తో దగ్గరలో ఉన్న అడ్డతీగల సిహెచ్ కి తరలించారు.

# పోలీసు వాహనం బహూకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 27:** పోలీసుల విధినిర్వహణకు రూ.9లక్షలు విలువైన బొలిరో నూతన వాహనాన్ని తన సొంత నిధులతో కొనుగోలుచేసి గ్రామీణ పోలీస్ స్టేషన్ కు

బహూకరించిన శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కు జిల్లా ఎస్ పి అద్నాన్ నయీమ్ అస్మి ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి కృషి చేస్తామని అన్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలోనూతన వాహనాన్ని ఎస్ పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో స్నేహభావంతో విధి నిర్వహణ చేయాలని అన్నారు.టౌన్ పోలీస్ స్టేషన్ కు కూడా మిత్రుల సహకారంతో మరొక వాహనాన్ని అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న దృష్ట్యా దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం డీఎస్పీ విశ్వనాథ్, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, సిఐలు రవికుమార్ ఆది, ఎస్సైలు రవికుమార్, స్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యం అందుబాటులోకి తీసుకువస్తాం.ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 27:**అన్నిరకాల ఆధునిక వైద్యచికిత్సలను తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకువస్తామని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఖరీదైన లాప్రోస్కోపిక్ వైద్య విధానాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో రూ.15లక్షలు విలువైన లాప్రోస్కోపిక్ పరికరాన్ని ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలుచేసి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి చేతుల మీదుగా బుధవారం ప్రభుత్వాసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్యాన్ని తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అందించేందుకు కృషిచేస్తున్నామని అన్నారు. గతంలో తాను ఈ ఆసుపత్రి కి ఇచ్చిన వెంటిలేటర్ ను మూలన పడేశారని అన్నారు. ఎంతో వ్యయప్రయాసలతో, దాతల సహకారంతో సమాకురుస్తున్న ఆధునిక వైద్య పరికరాలను ఆసుపత్రికి వచ్చే పేద వారికి అందుబాటులో ఉంచవలసిన బాధ్యత ప్రభుత్వ సిబ్బందిపై ఉందని అన్నారు. ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది రోగుల పట్ల ప్రేమతో సేవలందించాలని కోరారు. బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధి తో పాటు పేద ప్రజలను ఆదుకోవాలనే సహృదయం ఉన్న నాయకుడు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని ప్రశంసించారు. కోట్లాది రూపాయల సొంత నిధులను పేదలకు దానంచేస్తున్న గొప్ప దాతృత్వంగల వ్యక్తి బొలిశెట్టి శ్రీనివాస్ ఆదర్శవంతమైన ప్రజా నాయకుడని అన్నారు. ఈకార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాత, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల ప్రారంభం. విద్యాసంవత్సరం నుంచే 5వ తరగతి ప్రారంభం..



**అడ్డతీగల, పెన్ పవర్, మే 27:** అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుత 2026-27 విద్యాసంవత్సరం నుండి ఈ పాఠశాలలో నూతనంగా 5వ తరగతిని ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. శాంతిమతి తెలియజేశారు. ఈ మేరకు 5వ తరగతి నూతన అడ్మిషన్లతో పాటు, 6వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ప్రవేశాల ప్రక్రియ శరవేగంగా సాగుతోంది అని ప్రధానోపాధ్యాయురాలు డి శాంత మతి తెలిపారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జూన్, జూలై నెలల్లో "పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలను" నిర్వహించి, వారిని చదువులో ముందంజలో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తోందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు.

విద్యార్థినుల సమగ్ర వికాసానికి అవసరమైన అన్ని రకాల అత్యాధునిక మౌలిక వసతులను ఇక్కడ కల్పిస్తున్నారు. ఐదో తరగతి నుంచే ప్రతి సబ్జెక్టుకూ ఒక ప్రత్యేక ఉపాధ్యాయుడిని కేటాయించి, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నారు. విశాలమైన తరగతి గదులు, విద్యార్థుల సౌకర్యార్థం డ్యూయెల్ డెస్క్ బెంచీలు, అత్యాధునిక డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ప్రయోగశాలలు (??బ్స్), మరియు విస్తృతమైన గ్రంథాలయ వసతి ఇక్కడి ప్రత్యేకతలు గా పేర్కొన్నారు. వీటికి తోడుగా చేరిన ప్రతి విద్యార్థినికి ప్రభుత్వం అందించే ఎస్.ఆర్.వీ.కే కిట్స్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, రెండు జతల యూనిఫామ్స్, షూస్, సాక్స్ మరియు బెల్ట్ వంటి విద్యా సామగ్రిని పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అనుభవజ్ఞురాలైన ప్రధానోపాధ్యాయురాలి నిరంతర పర్యవేక్షణలో ఇక్కడ విద్యాబోధన సాగుతోంది అన్నారు.

చదువుతో పాటు విద్యార్థినుల ఆరోగ్యం, వసతి విషయాల్లోనూ ఈ ఆశ్రమ పాఠశాల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది అని తెలిపారు. క్యాంపస్ లోనే నిరంతర నిఘా, కంటికి రెప్పలా కాపాడే భద్రతా పర్యవేక్షణతో కూడిన ఉచిత వసతి గృహ (హాస్టల్) సదుపాయం కలదు. హాస్టల్ లో విద్యార్థినుల కోసం విశాలమైన గదులతో పాటు బంకర్ బెడ్స్ ఏర్పాటు చేశారు. నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో ఒక ప్రత్యేక 'ఆరోగ్య గది' కూడా అందుబాటులో ఉంటుంది అన్నారు. విద్యార్థుల శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ , ప్రతి రోజూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు, గుడ్డు, మధ్యాహ్నం మరియు రాత్రి సమయాల్లో రుచికరమైన పౌష్టికాహార భోజనం, సాయంత్రం వేళల్లో బలవర్ధకమైన స్నాక్స్ పిల్లలకు అందించడం జరుగుతుందన్నారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సీట్లు పరిమితంగా ఉన్నందున, తల్లిదండ్రులు త్వరపడి తమ పిల్లలను జాయిన్ చేయించాలని హెచ్ఎం డి. శాంతిమతి కోరారు.

# గోకవరం ప్రతి క్లస్టర్ లోనూ తెలుగు తమ్ముళ్లు మహానాడు పేరుతో పండుగ.





- గోకవరం 3 క్లస్టర్ లలో పండుగలా మహానాడు
- ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్

**గోకవరం పెన్ పవర్ మే 27 :--** వ్యాప్తంగా 1857 క్లస్టర్లలో బుధవారం ప్రారంభమైన మహానాడు జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంలో కృష్ణునిపాలెం క్లస్టర్ - 1 ఇంచార్జ్ ప్రశాంత్ కుమార్ హాలో నేన్ అధ్యక్షతన వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సమన్వయంతో మహానాడు నిర్వహించారు. గోకవరం క్లస్టర్ - 2 ఇంచార్జ్ ఉంగరాల రాము అధ్యక్షతన వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సమన్వయంతో మహానాడు నిర్వహించారు.కొత్తపల్లి క్లస్టర్ - 3 ఇంచార్జ్ అడపా భరత్ కుమార్ అధ్యక్షతన వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షుల సమన్వయంతో మహానాడు నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ మహానాడు కు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతులు నవీన్ కుమార్ హాజరై ప్రసంగించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహానాడు లో పార్టీ మరియు గ్రామస్థాయిలో కార్యకర్తలకు భరోసా ఇస్తూ పలువురు వక్తలు ప్రసంగించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా సభలో ప్రవేశపెట్టి ఆమోదించారు.ఈసందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ మహానాడు అంటే తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక పండుగని, అటువంటి మహానాడును ఎప్పుడూ మహా జాతరను తలపించే విధంగా తెలుగు ప్రజలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. గోకవరం మండలం కృష్ణునిపాలెంలో క్లస్టర్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు వేడుకలలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ కు పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈసారి మహానాడు సరికొత్తగా హైబ్రిడ్ విధానంలో అత్యంత వైభవంగా సాంకేతికత ను జోడించి డిజిటల్ పద్ధతిలో కోట్లాదిమందిని ఏకం చేస్తూ నిర్వహించడం ఎంతో గొప్ప విషయ మన్నారు.ఆఫ్ లైన్ లో అయినా ఆన్ లైన్ లో అయినా మహానాడు ఎప్పుడూ మహా మాస్ జాతరేనని నవీన్ అన్నారు. తెలుగుదేశంలో ప్రతి కార్యకర్త నాయకుడేనని నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ మాట్లాడిన తీరును పార్టీ శ్రేణులు అభిమానులు నాయకులు ఎంతో ఆసక్తిగా ఈ మహానాడులో వీక్షించి జేజేలు పలకడం ప్రత్యేక ఆకర్షణ గాని మిగిలింది. క్లస్టర్ -2 ఇంచార్జ్ ఉంగరాల రాము ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లా చంటిబాబు సీనియర్ నాయకురాలు రెండో పర్యాయం ఎంపీటీసీగా పనిచేస్తున్న కోట సత్యవతి. తదితరులు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి మహానాడును ప్రారంభించారు. కలెక్టర్ త్రి ఇంచార్జ్ కడప భరత్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తపల్లి పార్టీ అధ్యక్షులు దిండి రాజు తదితరులు పార్టీ జెండా ఆవిష్కరించి మహానాడుని ప్రారంభించారు.






## ఉంగుటూరు మండలంలో నాలుగు క్లస్టర్లలో మహానాడు





**పెన్ పవర్, ఉంగుటూరు మే 27:**తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా ఉంగుటూరు మండలంలోని నాలుగు క్లస్టర్లలో బుధవారం వర్చువల్ సమావేశాలు నిర్వహించారు. అక్కుపల్లి-గోకవరం, నారాయణపురం, కాగుపాడు, నాచుగుంట ప్రాంతాల్లో క్లస్టర్ వారీగా జరిగిన ఈ సమావేశాలకు పార్టీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

సుమారు 2,000 మందికి పైగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమావేశాల్లో పాల్గొని పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని వర్చువల్ విధానంలో ప్రత్యేకంగా వీక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేములపల్లి సుధీర్, సింగలూరు రామకృష్ణ, నల్ల ఆనంద్, ఇమ్మని గంగాధర్ రావు, కడియాల రవిశంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రెండు లక్షల పాతిక వేల రూపాయలతో ఎన్టీఆర్ విగ్రహం..

- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి శ్రీను..
- విగ్రహానికి భారీ గజమాల వేసిన నివాళులర్పించిన బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, మే 27:** బురుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మినీ మహానాడు వేదిక వద్ద కాపవరం గ్రామానికి చెందిన తెలగంశెట్టి శ్రీను రెండు లక్షల పాతికవేల రూపాయలతో ఎన్టీఆర్ విగ్రహాన్ని చేయించారు. ఈ సందర్భంగా మహానాడు వేదిక వద్దకు వచ్చిన బొడ్డు వెంకటరమణ చౌదరి విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలగంశెట్టి శ్రీను మాట్లాడుతూ ప్రతి తండ్రి ఆస్తులు సిస్టర్ కానీ మా నాన్నగారు నాకు తెలుగుదేశం పార్టీ జెండా ఇచ్చారని అప్పటినుండి ప్రతి మహానాడుకు క్రమం తప్పకుండా వెళ్లానని ఆయన అన్నారు. నా చిన్నప్పటినుండి తెలుగుదేశం పార్టీలోనే ఉన్నానని పార్టీ మారలేదని పార్టీ మీద ఉన్న ప్రేమతో తన గ్రామంలో పార్టీ కోసం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నానని ఆ పార్టీ కార్యాలయం వద్ద ఈ విగ్రహాన్ని నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటే కేశ్వర రావు, మార్ని రాము,మార్ని బుజ్జి, సూదిన గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతను ఆయా రాష్ట్రలకు అప్పగించాలి-కర్నాకుల




**గోకవరం పెన్ పవర్ మే 27 :--** నీట్ పేపర్ లీకేజికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి,సంబంధిత శాఖ మంత్రిని తొలిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు.బుధవారంనాడు గోకవరంమండలం శివరామపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ గతంలో కూడా అనేక మార్లు పేపర్ లీకేజ్ అవ్వడం వల్ల వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆయన విమర్శించారు.ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్ళు కష్టపడి పరీక్ష రాయాగ,మల్లి ఎన్ డి ఏప్రభుత్వ నిర్లక్ష్యం వల్లా 2026 పేపర్ లీక్ అయ్యి విద్యార్థులను మానసికంగా కృంగదీయడమే కాకుండా పదిఅయిదు మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైనా కేంద్ర ప్రభుత్వం భాద్యత వహించి సంబందిత శాఖ మంత్రిని తొలగించి, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యత నుండి ఎన్ డి ఏ ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే నీట్ పరీక్షను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలని .అలాగే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యడల దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్,పి డి ఎస్ యు ( విజృంభణ ) రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్, గ్రామస్థులు జీయన్న,అర్జున్,పెద్ద తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలి- ముఖ్యమంత్రి కి బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వినతి

**రాజమహేంద్రవరం పెన్ పవర్ మే 27:**కేంద్రప్రభుత్వ పథకాల నిధులను రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధికి ఉపయోగించుకోవాలని ముఖ్య మంత్రి చంద్రబాబు కి ఎన్ ర్జియస్, టిడిడి నిధులు తీసుకుందమని వివరించానన్నారు. బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి సాస్కి పథకం కింద రూ. 2000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు.పూర్ణోదయ పథకం కింద రాయలసీమ, ఉత్తరాంధ్ర కి రహదారుల నిర్మాణం చేపట్టాలని కోరమన్నారు. స్థానికంగా ఒక హోటల్లో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు.

రెండు రోజులుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుష్కరాల పనులు పైన, గోదావరి కాలుష్యం పైన కాలుష్యం పైన పేపర్ మిల్లు యాజమాన్యం, కాలుష్య నియంత్రణ మండలి మండల అధికారుల పైన నిర్లక్ష్యం పైన నిష్పక్షపాతంగా సమీక్షించ డాన్నీ పై సోము వీర్రాజు అభినందనలు తెలిపారు.

పుష్కర పనులపై అధికారులకు అవగాహన ఉంటుందని, వాటికి తగినట్టుగా 6 పార్లమెంట్ నియోజకవర్గాలలో రూ.8000 కోట్లు బడ్జెట్ తయారు చెయ్యడం జరిగిందన్నారు.పుష్కరాల సమయంలో కొత్త రహదారులు ఏర్పడుతుంటాయని, 2027 పుష్కరాల్లో కొత్త రోడ్స్ ఏర్పాటు చేయగలమని ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు.

గత 7 నెలల నుండి ప్రతీ సమీక్షకు వెళ్లి వచ్చేయడం మినహా పనులపై సమగ్ర ప్రాజెక్టు నివేదికలు తయారు కాలేదని సమీక్షించలేదన్నారు. పుష్కర పనులకు దేవదాయ శాఖ మంత్రి రూ.50, విద్యుత్ శాఖ మంత్రి రూ.50 , కేంద్రప్రభుత్వం నుండి రూ.90 కోట్లు ఇచ్చారన్నారు.

రూ. 300 కోట్లతో డెడికేటెడ్ ఛానెల్ నిర్మించాలని, పుష్కరాల లోపు చేస్తే గోదావరి నది , ప్రజలు సైతం కాలుష్యం బారినపడకుండా ఉండగలమన్నారు.పుష్కరాలకు నిధులు మంజూరు చేస్తే, పనులు త్వరగతిన పూర్తిచేస్తామన్నారు.

రూ.1600 కోట్లు డీపీఆర్ తయారుచేసి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే 400 కోట్లకి 100 కోట్లు మంజూరు చేశారు.

పేపర్ మిల్ నుంచి దారుణమైన కాలుష్యం అధికస్తాయిలో ఉందని వేంకటనగరంలో విష రసాయ నాలను మడుగులుగా గోదావరి జలాల్లో వదిలేస్తున్నారన్నారు.

మంత్రి దుర్గేశ్ రూరల్ నియోజకవర్గంలో సగం మంత్రి అని ఆయన ఏదైనా చేస్తే కూటమిలో వివాదాలు తలెత్తుతాయని అభిప్రాయ పడ్డారు.



కాలుష్యం మాట్లాడినా , కోట్ల రూపాయల పన్ను బకాయిల గురించి మాట్లాడిన, న్యాయమైన కార్మిక వేతనాలు పెంచాలని కోరిన పేపర్ మిల్ వైఖరి లాక్ ఔట్ పెట్టే స్థాయికి వెళ్ళిపోయా రన్నారు. ప్రధాని మోదీ 12 వ సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక కమిటీ వేశారన్నారు.అమరావతి రాజధానికి రూ. 5000 కోట్లు మంజూరు చేసిందన్నారు.

పోలవరానికి అడ్వాన్స్ నిధులు ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో షుగర్, పాల ఫ్యాక్టరీలు అమ్మేసిన వైయస్ఆర్ సిపి విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తునారని బీజేపీ పై నిందలు వేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో రెండున్నర లక్షల ఎకరాల్లో 40 శాతం మేర 5 లక్షల రైతులు ఆక్వా రంగంలో ఉన్నారన్నారు.రాష్ట్రంలో 4 కంపెనీలు ఏకచత్రాధిపత్యం వహిస్తున్నాయని,గిట్టుబాటు ధర కోసం రైతులు ఉద్యమాలు చేస్తున్నారని వాటి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారు.

ప్రొఫెసర్ నాగేశ్వరావు మేధావి కాదు కరుడుగట్టిన నక్సలైట్ , కమ్యూనిస్టు వాదని అతని మాటలకు విలువ లేదన్నారు.

కమ్యునిజం సర్వ నాశనం అయిందని, బీజేపీ వ్యతిరేకి అందుకే వ్యాఖ్యలు చేశారన్నారు.

బిజెపి ఏమి చేసినా దేశం కోసమేనని, అన్ని దేశాలు పెట్రోల్ , డీజిల్ పెంచాయని, బీజేపీ కేవలం 3 శాతం మాత్రమే ధరలు పెంచిందన్నారు. జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చేసి బూమ్ బూమ్ అమ్మేద్దామని, ప్రజలే జగన్ ను వెన్నుపోటు పొడిచి 11 సీట్లు కట్టబెట్టారన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పిచ్చి నాగేంద్ర ,మద్దిపాటి స్వర్ణ, రామకృష్ణ బొమ్మల దత్తు రేలంగి శ్రీదేవి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## కోడి గంగారావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 27:**ఇటీవల బైక్ పైనుంచి జారిపడి రాజమండ్రి చక్రధర్ హాస్పిటల్ లో చేతికి సర్జరీ చేయించుకున్న పెద్దేవం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ కోడి గంగారావుని పరామర్శించిన వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, పెద్దేవం మాజీ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, పార్టీ కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, నల్లాకుల వేణుగోపాలకృష్ణ, చామకూరి సత్యనారాయణ, ఇంటి వెంకటేశ్వరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు

## గోదావరి నదిని కలుషితం చేస్తున్న పేపర్ మిల్లు పై ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు లేఖ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27 :** లక్షలాదిమంది నగర ప్రజల ప్రాణాలకు ప్రమాదపరితంగా, రోగాల బారిన పడేటట్లు గోదావరి నదిలో కలుషిత వ్యర్థ జలాలు వదులుతున్న ఆంధ్ర పేపర్ మిల్లు యాజమాన్యంపై శాశ్వత చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు లేఖ రాసినట్లు తెలిపారు. దశాబ్దాలు పాటు ప్రభుత్వాలు మారినా, పాలకవర్గాలు మారిన

ఎవరూ చేయని సాహసాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ మిల్లు కు చెందిన నది మధ్యలో వెంకటనగరం లంకల మడుల వద్దకు వెళ్ళి కలుషిత జనాలను పరిశీలించడం నగర ప్రజల తరఫున అభినందనీ యమన్నారు. గతంలో ఇదే ప్రయత్నం చేసిన ఇద్దరు నాయకులను మిల్లు యాజమాన్యం బంధించిన సంగతిని గుర్తు చేశారు. బుధవారం ఆయన కొంతమంది ఎంపిక చేసిన మీడియాతో మాట్లాడుతూ, మిల్లు యాజమాన్యం కలుషిత జలాలను నదిలో వదిలేందుకు 1969 లో 10 సంవత్సరాల పాటు గోదావరి లంకలను లీజు కు తీసుకుని దపదపాలుగా 1992 వరకు పొడిగించుకుంటూ వచ్చిందన్నారు. ఆ తర్వాత నుంచి పొడిగించుకోకుండానే యాజమాన్యం కలుషిత వ్యర్థ జలాలను గోదావరిలోకి వదిలేస్తుందని, నగరం, పరిసర ప్రాంతాల ప్రజలకు క్యాన్సర్లు, కిడ్నీలు, విరోచనాలు, కంటి, చర్మపు వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ మిల్లు గోదావరి లో వదిలి వేస్తున్న వ్యర్థ జలాల పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు టి కే 45 రోజులు పాటు పోరాటం చేసి నగర ప్రజలను ఆలోచింప చేశారన్నారు. స్వతంత్ర జనతా పార్టీ నాయకులు బర్రె ఆనంద్ కుమార్ కూడా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారన్నారు.2014 సంవత్సరంలో ఆప్పటి ప్రభుత్వం సూచనలు చేసిందని, నేటికీ ఆ సూచనలు పాటించిన దాఖలాలు లేవన్నారు. జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా మిల్లు యాజమాన్యం వదులుతున్న కలుషిత జలాల పై పట్టించుకోలేదని విమర్శించారు. కొన్ని దశాబ్దాల పాటుగా గుట్టు గా జరుగుతున్న మిల్లు చర్యలను ప్రపంచానికి బట్టబయలు చేశారని , ప్రజలు చైతన్యవంతులు కావాల్సి ఉందన్నారు. పేపర్ మిల్లు కలుషిత జలాలతోపాటు, నగరంలోని మలమూత్రాలు, స్మశాన , ప్లాస్టిక్ వ్యర్థాలు నదిలో కలుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యం గా వ్యవహరించిన నియంత్రణ మండలి అధికారులను సస్పెండ్ చేయాల్సిందని అభిప్రాయ పడ్డారు. మిల్లు పై చర్య తీసుకుంటే 5000 మంది కార్మికులకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తే, ఐదు లక్షల నగర ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలు పన్నంగా పెట్టాల్సి ఉంటుందన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తి కి ఆరోగ్యకరంగా జీవించే హక్కు ను కాపాడే విధంగా ప్రభుత్వశీ శాశ్వత చర్యలు తీసుకోవాలని కొండ బాబు విజ్ఞప్తి చేశారు. పేపర్ మిల్లు కలుషిత వ్యర్థాలకు వ్యతిరేకంగా నగర ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా తాను లక్ష కరపత్రాలతో ప్రచారం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## కోరుకొండ రోడ్డుకు ముహూర్తం ఫిక్స్..

- గోదావరి పుష్కరాల నిధుల ద్వారా కల నెరవేరుతుంది..
- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



**కోరుకొండ, పెన్ పవర్, మే 27:** కోరుకొండ బస్టాండ్ సమీపం వద్ద నుండి దేవుడు కోనేరు వరకు రోడ్డు వెడల్పుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. గ్రీన్ సిగ్నల్ వచ్చిందని కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మీడియాకు తెలియపరిచారు. ఈ సందర్భంగా కోరుకొండ నుండి కలవచర్ల వరకు రోడ్డు కు మరియు కాపవరం నుండి కూనవరం వరకు రోడ్డు వేస్తున్నట్లు త్వరలో శంకుస్థాపన ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నగర ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు : కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27:**పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ముస్లిం సోదరసోదరీమణులకు కమిషనర్ రాహుల్ మీనా శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సహనం వంటి సద్గుణాల సందేశమే బక్రీద్ అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరికి కుమారుడు ఇస్మాయిల్ ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. భక్తిని, త్యాగ గుణాన్ని బక్రీద్ చాటి చెబుతుందని, సన్మార్గంలో జీవనాన్ని కొనసాగించే సందేశాన్ని మానవాళికి అందిస్తుందని తెలిపారు. భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాలతో ఈ పండుగను జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో నగర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన సోమలమ్మ తల్లి తీర్థం. రెండు వేల మందికి అన్న ప్రసాదం...





**అడ్డతీగల, పెన్ పవర్, మే 27:** సోమ మంగళవారాల్లో అడ్డతీగల సోమలమ్మ తీర్థం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం బుధవారం రాత్రిమహా అన్నదానం నిర్వహించారు. సుమారు 2000 మంది అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అడ్డతీగల గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు భారీగా పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుత మతసామరస్యంతో జరుపుకోవాలి- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27:**బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదర సోదరీమణులకు, జిల్లా ప్రజలకు ఎస్పీ నర్సింహ్ కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు.

బక్రీద్ పండుగను శాంతి, సౌభ్రాతృత్వం మతసామ రస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పిలుపునిచ్చారు.పండుగ సందర్భంగా జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ప్రజలంతా పరస్పర గౌరవం, సోదరభావంతో పండుగను ప్రశాంత వాతావరణంలో



జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## ఘనంగా పద్మశ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27**

నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి రాకా సాంస్కృతిక సంస్థ బుధవారం డాక్టర్ కంటే వీరన్న చౌదరి ఆసుపత్రి లోని ఎస్పీ బాలు సాంస్కృతిక మందిరంలో నిర్వహించారు.

పద్మశ్రీ డా.నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాకా అధ్యక్షులు డాక్టర్ కంటే వీరన్న చౌదరి మాట్లాడుతూ ఎన్టీ రామారావు సినీ ప్రస్థానం, వారి క్రమశిక్షణ, నిబద్ధత ప్రస్తావించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ జ్ఞాన సరస్వతి పీఠం, వ్యవస్థాపకులు శ్రీ తోట సుబ్బారావు మాట్లాడుతూ ఎన్ టి ఆర్ సినిమాలు , వాచకం , నటన తనన్ను ప్రభావితం చేసిందని పుష్కర ఘాట్ లోని ఎన్టీ రామారావు విగ్రహం తాను నెలకొల్పానన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహా మనిషిని కొనియాడారు. రాకా సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ సభ్యులు అయిన జీవీ రమణ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ మొదటి సినిమా మన దేశం తో ప్రారంభమైందని మొట్టమొదటి అవకాశం మీర్జాపురం మహారాణి నటి కృష్ణవేణి అవకాశం కల్పించాలని ఎన్నో విభిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రజల మన్ననలను పొందిన ఏకైక నటుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కోశాధికారి

సూరపురెడ్డి తాతారావు మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి ప్రజలకు కిలో రెండు రూపాయల బియ్యాన్ని ఎన్నో వైద్య సేవలను తెలుగు ప్రజానీకానికి అందించిన మహా నేతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గౌరీ శంకర్ , సభ్యులు రమేష్ తదితరులు పాల్గొని ఘన నివాళు లర్పించారు

# గోకవరం సి ఏచ్ సి (ప్రభుత్వ హాస్పిటల్) ని తనిఖీ చేసిన డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి.



గోకవరం పెన్ పవర్ మే 27 :- గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి)ని డిస్టిక్ హాస్పిటల్స్ సమన్వయకర్త డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి తనిఖీ చేశారు. బుధవారం ఉదయం గోకవరం సిహెచ్ సి ని ఆమె తనిఖీ చేస్తూ అటెండెన్స్ రిజిస్టర్ తీసుకుని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిని పేరుపేరునా అడిగి అటెండెన్స్ రిజిస్టర్ చూసి మరి ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి డి సీ హెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ ఒక్కరు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవద్దని సూచిస్తూ రోగుల సేవలలో నిర్లక్ష్యం వహించొద్దని ముందస్తు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని పలు సూచనలు చేశారు. అనంతరం రోగులకు అందిస్తున్న సేవలు మరియు ఆహారాన్ని ఎలా ఉంది అనే విషయంపై రోగులతో మాట్లాడి తెలుసుకుని ఓపి విభాగాలను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యం నిమిత్తం వచ్చే అవుట్ పేషెంట్లతో కూడా డి సి ఎచ్ ఎస్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే ప్రతి ఒక్కరు డాక్టర్లతోనూ సిబ్బందితోనూ మీ సర్వీసులు వారి సర్వీస్ ను ఉపయోగించుకోవాలని అదేవిధంగా హాస్పటల్ వాతావరణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తూ వడగాల్పుగా వీస్తున్నందున స్థానికంగా ఉన్న వైద్యుల సలహా మేరకు పలు సూచనలు పాటించాలని తెలిపారు. డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి వెంట హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి పలువురు హాస్పిటల్ వైద్యులు సిబ్బంది ఉన్నారు.

## తాళ్ళపూడి మండలంలో ఘనంగా వర్చువల్ మహానాడు

* రెండు క్లస్టర్ లలో పసుపు జెండా రెపరెపలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 27:**తెలుగు ప్రజల గుండె చప్పుడు, ఆత్మభిమానాన్ని ఢిల్లీలో వినిపించిన మహా నాయకుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజా సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని పలువురు టీడీపీ నాయకులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. తాళ్లపూడి మండలంలోని రెండు క్లస్టర్లలో పార్టీ మండల అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్ అద్వర్యంలో మహానాడు వర్చ్యువల్ విధానంలో జరిగే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. క్లస్టర్-1 ఇంచార్జి కూచిపూడి గణపతి అద్వర్యంలో తాళ్లపూడిలోని సాయితేజ థియేటర్, క్లస్టర్-2 ఇంచార్జి గెద్దం జగన్ అద్వర్యంలో బల్లిపాడులోని కాకర్ల కల్యాణ మండపం వేదికగా మహానాడు కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి టీడీపీ కార్యకర్తకు మహానాడు ఓ సంక్రాంతి, ఓ దీపావళి, ఓ దసరా పండుగ లాంటిదని, అటువంటి మహానాడులో టీడీపీ కుటుంబ సభ్యులంతా పనులన్ని పక్కకు పెట్టి, ఈ వేడుకకు హాజరై సంతోషం పంచు కుంటారని యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ ప్రభుత్వాన్ని అందిస్తున్నారని అన్నారు. మహిళలకు రాజకీయాల్లో అవకాశం కలిగించిన టీడీపీని కాపాడుకోవాలని ఏ.ఎం.సి వైస్ చైర్మన్ రేఖపల్లి మంగామణి అన్నారు. తాళ్లపూడి మండలంలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నియోజవర్గ ఇంచార్జి శివప్రసాద్, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ హాజరయ్యారు.
తాళ్లపూడిలో యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, టీడీపీ సీనియర్ నాయకులు కొఠారు వెంకట్రావు, నామన పరమేశ్వరరావు, ఉడతా వీరేంద్ర, జడ్డు శ్రీను, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి, సింహాద్రి జనార్ధనరావు, చలపాటి ప్రకాష్, దూడల నాగు, కందుల నాగు, కృష్ణమోహన్ తదితరులు హాజరయ్యారు. బల్లిపాడులో కైగాల శ్రీనివాసరావు, అన్నంరెడ్డి సత్తిబాబు, మద్దుకూరి శంకరం, ఉప్పులూరి రమేష్, దుగ్గిరాల జగదీష్, అన్నమరెడ్డి రమణ, బోడపాటి గంగరాజు, కోడి శంకరం తదితరులు హాజరయ్యారు.

## మహిళలుతొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

* వి.ఆర్.పురం ఎస్.ఐ.సాధిక్



**వి.ఆర్.పురం పెన్.పవర్.మే.27:**మహిళలుతొందరపాటు నిర్ణయాలుతీసుకుని, ప్రాణాలుతీసుకోవద్దని,ఏమైన సమస్యలు,ఇబ్బందులు ఎదురైతే నేరుగా పోలీసులను సంప్రదించాలని,మండల ప్రజలనువి.ఆర్.పురం ఎస్.ఐ.సాదిక్,కోరారు.చింతూరు ఎస్పీ అమిత్ బర్ధార్,ఎస్డీపీఓ,బొడ్డు హేమంత్,ఎటపాక సీఐ కృష్ణ,ఆదేశాల మేరకుబుధవారంస్థానిక పోలీస్ స్టేషన్, లో విలేకరుల సమావేశం నిర్వహించారు.మండలంలో ఇటీవల జరిగిన సంఘటనపై వి.ఆర్.పురం ఎస్.ఐ. సాదిక్,మాట్లాడుతూ వి.ఆర్.పురంగ్రామానికి చెందిన దేరాదుర్గా సౌజన్య అనే మహిళ ప్రేమ పేరుతో మోస పోయి మనస్తాపానికి గురై విషం తాగిఆత్మహత్య చేసు కుందని,పేర్కొన్నారు.తొందర పాటు నిర్ణయాలు ఎట్టి పరిస్థితుల్లోనూతీసుకోవద్దని,ఏసమస్యకైనా ఆత్మహత్య పరిష్కారంకాదని స్పష్టం చేశారు.ఈకేసులోనిందితుడైన ముత్యాల హర్షవర్ధన్పై కేసు నమోదుచేసి,రిమాండ్కు పంపినట్లు వెల్లడించారు.మహిళలకు ఎటువంటి సమస్య వచ్చినా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,పోలీ సులు24 గంటలు అందుబాటులోఉంటారని భరోసా ఇచ్చారు.మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా,వేధింపులకు గురిచేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైసాదిక్ హెచ్చరించారు. మహిళలుభయపడకుండా తమసమస్యలను పోలీసుల దృష్టికితీసుకురావాలని,కోరారు.

## వచ్చేనెల 3 నుంచి శతమానం భవతి మహా యజ్ఞం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27 ;** పరమ పూజ్య గురుదేవులు, శ్రీశ్రీశ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో వచ్చేనెల మూడవ తేదీ నుంచి ఏడవ తారీఖు వరకు శతమానం భవతి మహా యజ్ఞం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్వామివారి క్షేత్రంలో మీడియా సమావేశంలో స్వామి మాట్లాడుతూ, ఈ మహా యజ్ఞం స్థానిక మహాకాళేశ్వర ఆలయంలో జరుగుతుందన్నారు. మూడవ తేదీ న 2500 మంది మాతృమూర్తుల చే లలిత పారాయణం, నాలుగవ తేదీన విష్ణు పారాయణం, ఐదో తేదీన హనుమాన్ చాలీసా పారాయణం, ఆరవ తేదీన 1100 మంది దంపతులకు శివపార్వతుల కళ్యాణం, ఏడవ తేదీన 1100 మంది దంపతులకు షష్టిపూర్తి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు స్వామి తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు మరల సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని భక్తులు, సాధువులు, పీఠాధిపతులు, అఘోరాలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మహానాడు భారతన"సభ విజయవంతం



**వి.ఆర్.పురం పెన్.పవర్.మే.27**:మండలంలోని రేఖపల్లి,జంక్షన్,వద్ద బుధవారం టిడిపిపార్టీమండలనాయకులు కార్యకర్తలు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహానాడు భారతన"సభ 2026 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా సంక్షేమ మేధ్యేయంగా ఏర్పాటు చేసిన'భారతన సభ"కు నియో జకవర్గ స్థాయి నేతలు, కార్యకర్తలు, మహిళలు యువత భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రజాసేవయే"యజ్ఞం"అన్న ఎన్టీఆర్ ఆశయాలతో, చంద్రబాబు నాయుడి విజన్ మరియు లోకేష్ నూతన ఆలోచనలతో పార్టీ ముందుకు సాగుతోందని నేతలు ఉద్ఘాటించారు.మహిళా సంక్షేమంలో విప్లవాత్మక మార్పులు సభలో ప్రదర్శించిన మహానాడు ముసాయిదా తీర్మానాలు మహిళా అభ్యున్నతికి పార్టీ ఇస్తున్న ప్రాధాన్య తను చాటిచెప్పాయి.తల్లికి వందనం 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్ల కేటాయింపు,దీపం-2: ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు; ఇప్పటివరకు 4 కోట్ల సిలిండర్ల పంపిణీ లక్ష్యం, ఉచిత బస్సు ప్రయాణం: 'స్త్రీ శక్తి' కింద 63.61 కోట్ల మంది మహి ళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం.భద్రత:మహిళా రక్షణ కోసం 13 ప్రత్యేక ఫీచర్లతో కూడిన"శక్తి యాప్"మరియ 'జీరో టాలరెన్స్'విధానం.ఆర్థిక తోడ్పాటు: పెంచిన పెన్షన్లు (రూ.4,000),అంగన్వాడీ మరియు ఆశా వర్కర్ల వేతనాల పెంపు.కార్యకర్తలకు అండగా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటా మని నాయకులు భరోసా ఇచ్చారు.ప్రమాద బీమా: సభ్య త్వ రుసుము రూ.100తో బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంపు.ఆరోగ్య రక్షణ: కార్యకర్తల కోసంయాప్ ద్వారా 50 రకాల ఉచిత రక్త పరీక్షలు గ్రీవెన్స్ సెల్: క్షేత్రస్థాయి సమ స్యల పరిష్కారం కోసం 14 లక్షల వినతుల స్వీకరణ. యువతకు పెద్దపీట యువతను రాజకీయాల్లో భాగ స్వామ్యం చేయడంలో పార్టీ రికార్డు సృష్టించిందని నేతలు పేర్కొన్నారు:రాజకీయ ప్రాధాన్యత: పార్టీ కమిటీల్లో యువతకు 63% స్థానం కల్పించడం. నైపుణ్యాభివృద్ధి: మంగళగిరిలో ప్రారంభించిన 'స్కిల్ అసెస్మెంట్' ద్వారా 1.61 లక్షల కుటుంబాల సర్వే పూర్తి, ముగింపు: ప్రజాపక్షాన పోరాటమే లక్ష్యం సూపర్ 6'పథ కాలు, అన్నదాతలకు అండగా నిలవడం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం మరియు అమరావతి అభివృద్ధి వంటి అంశాలపై పార్టీ తన దృఢసంకల్పాన్ని చాటింది. లైవ్ స్క్రీనింగ్ ద్వారా మహానాడు తీర్మానాలను వీక్షించిన శ్రేణులు, రాబోయే రోజుల్లో ప్రజాపక్షాన పోరాడేందుకు కరతాళ ధ్వనుల మధ్య ప్రతిజ్ఞ చేయడంతో భారతన సభ మొదటిరోజు విజయవంతం

## డిజిటల్ మహానాడుతో టీడీపీకి నూతన దిశ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27:**
డిజిటల్ మహానాడులో రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమలు, ఉద్యోగాలు, యువత భవిష్యత్తు, సంక్షేమం, సాంకేతికత, పార్టీ సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై కీలక తీర్మానాలు ప్రవేశపెట్టనున్నట్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర శ్రేయస్సు, తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం టీడీపీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.
తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "డిజిటల్ మహానాడు -- 2026" కార్యక్రమం సిటీ నియోజ కవర్గంలో మొదటి రోజు బుధవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. నగర టీడీపీ ఆధ్వర్యంలో, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సారథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో డిజిటల్ మహానాడు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, కుటుంబ సాధికార సారథులు, వార్డ్ కమిటీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎండోమెంట్స్ కమిటీ సభ్యులు, యువత, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. క్వారీ ఏరియాలోని బి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మహానాడు అనేది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పండుగ అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలో జరుగుతున్న ఈ మహానాడు చరిత్రాత్మకమని అన్నారు. టీడీపీ చేపట్టిన క్లస్టర్, క్యూబ్ వ్యవస్థల వల్ల క్షేత్రస్థాయిలో నాయకత్వం మరింత బలపడుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. . పని చేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందన్న నారా లోకేష్ సందేశం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.
తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. పేర్కొన్నారు. మహిళా కార్యకర్తలు, యువత, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. మహానాడు కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు. పలుచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించగా, కార్యకర్తలకు ఆతిథ్యం ఏర్పాటు చేశారు.

## రూరల్ ఘనంగా మహానాడు వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 27**
రూరల్ నియోజకవర్గం 11క్లస్టర్లు ల్లో మాహనాడు వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమైయాయి. మాహనాడు బొమ్మూరు జంక్షన్ చెరుకూరి ఫంక్షన్ హాల్ నందు టీడీపీ యువ నాయకులు ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో పద్మశ్రీ అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించి 44 సంవత్సరాల పూర్తి చేసుకుని 45వ సంవత్సరం లోకి టీడీపీ పార్టీ మహానాడు 2026 పసుపు పండగ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అదేశానుసారం నియోజకవర్గం 11 క్లస్టర్లు ల్లో వైభావంగా పార్టీ శ్రేణులతో కలిసి వర్చ్యువల్ మహానాడు లో పాల్గొన్నారు. మన యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో ప్రతీ ఒక్కరు పార్టీ శ్రేయస్సుకై పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు ఏఎంసి చైర్మన్ మార్ని వాసుదేవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి రాంబాబు,రూరల్ మండల అధ్యక్షులు మత్సెటి ప్రసాద్,అబ్బర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పిల్లా తనూజా,క్లస్టర్ ఇంచార్జి కామిని భాస్కర్ రావు దుద్దుపూడి రమేష్, నిమ్మళపూడి రామకృష్ణ,బొప్పన నాగేశ్వరావు,బొప్పన నానాజీ,బీమారాశెట్టి రమేష్, మట్ట శ్రీను,గారపాటి నాగేశ్వరావు,బొప్పన శ్రీను,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది